TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్ సంపుటి :01 సంచిక : 150 గురువారం 23-01-2025 పేజీలు :06 వేల : 05/-

## హైదరాబాద్ లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్


### ▶ తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న కంట్రోల్ ఎస్



**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 22:** తెలంగాణలో అత్యాధునిక ఏఐ డేటాసెంటర్ క్లస్టర్‌ను నెలకొల్పేందుకు కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ కంపెనీ అవగాహన ఒప్పందం (ఎంవోయూ)పై సంతకం చేసింది. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు సందర్భంగా ఈ ఒప్పందం కుదిరింది. అర్టిఫిషియల్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఈ కంపెనీ రూ. 10,000 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. 400 మెగా వాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ నెలకొల్పుతుంది. ఈ ప్రాజెక్ట్ దాదాపు 3,600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయి. ఈ సమావేశం అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్దిలో ఈ డేటా సెంటర్ ఏర్పాటు మరో మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఐటీ సేవల సామర్థ్యం పెరుగుఉందని, ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని అన్నారు. డేటా సెంటర్ల ఏర్పాటు తెలంగాణలో ఐటీ సేవల ప్రమాణాలు మరింత వృద్ధి సాధిస్తాయని కంట్రోల్ ఎస్ సీఈవో శ్రీధర్ పిన్నపురెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవటం గర్వంగా ఉందన్నారు. సంతోషం వ్యక్తం చేశారు.


## సెల్ఫీ ఫోటో మావోయిస్టు అగ్రనేత చలపతి మృతికి కారణ మైందా...?

**ఛత్తీస్‌గఢ్: జనవరి 22 :** మావోయిస్టు అగ్రనేత చలపతి ఈ నెల 20న ఛత్తీస్‌గఢ్ %-% ఒడిశా సరిహద్దుల్లో జరిగిన ఎన్‌కౌంటర్ లో మరణించిన విషయం తెలిసిందే. ఆ ఎన్‌కౌంటర్ జరిగినప్పటి నుంచి నాలుగు రోజులుగా కొత్తకొత్త విషయాలు బయటికి వస్తున్నాయి. తాజాగా ఆ ఎన్‌కౌంటర్‌తో ముడిపడిన మరో కీలకమైన విషయం వెలుగులోకి వచ్చింది. సాధారణంగా తన కదలికల విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండే చలపతి గతంలో చేసిన ఒక చిన్న పొరపాటే ఇప్పుడు ఆయన ప్రాణం పోవడానికి కారణమైనట్లు తెలిసింది.వివరాల్లోకి వెళ్తే.. 2016 మే నెలలో ఆంధ్రప్రదేశ్ పరిధిలోని అడవుల్లో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఆ కాల్పుల అనంతరం అక్కడ మావోయిస్టులకు చెందిన ఒక స్మార్ట్‌ఫోన్ పోలీసుల చేతికి చిక్కింది. పోలీసులు ఆ ఫోన్‌లోని సమాచారాన్ని జల్లెడపట్టారు. అందులో మావోయిస్టు అగ్రనేత చలపతి తన భార్య అరుణతో కలిసి దిగిన ఒక సెల్ఫీ కనిపించింది. దాంతో ప్రస్తుతం చలపతి రూపం ఎలా ఉంటుందనేది పోలీసులకు తెలిసిపోయింది.ఎప్పుడో యువకుడిగా ఉన్నప్పుడు మావోయిస్టుల్లో చేరిన చలపతి ప్రస్తుత రూపురేఖలు ఎలా ఉన్నాయనేది తెలుసుకోవడం అప్పటిదాకా పోలీసులకు సవాల్ ఉండేది. అలాంటి సమయంలో పోలీసులు మొబైల్ దొరకడం బాగా ఉపయోగపడింది. ఆ సెల్ఫీనే రూ.1 కోటి రివార్డు కలిగిన చలపతిని పట్టుకునే దిశగా భద్రతా బలగాలను నడిపించింది. అయితే తన సెల్ఫీ పోలీసులకు దొరికిందని తెలిసినప్పటి నుంచి చలపతి అప్రమత్తమయ్యాడు. ఎక్కడికి వెళ్లినా తన వెంట పెద్ద సంఖ్యలో మావోయిస్టులను రక్షణగా తీసుకెళ్లేవాడు.ఈ క్రమంలోనే జనవరి 20 తెల్లవారుజామున మరో 13 మంది మావోయిస్టులతో కలిసి చలపతి వెళ్తుండగా ఛత్తీస్‌గఢ్ ఒడిశా సరిహద్దుల్లోని అడవుల్లో భద్రతా బలగాలు చుట్టుముట్టాయి. ఆయనను, ఆయనతోపాటు ఉన్న మావోయిస్టులు అందరినీ మట్టుబెట్టాయి. సెల్ఫీలో ఉన్న ఫొటోతో మరణించిన మావోయిస్టుల్లోని ఒక వ్యక్తి ముఖం సరిపోలడంతో అతను చలపతిగా పోలీసులు నిర్ధారించుకున్నారు. వ్యూహరచనలో చలపతి దిట్ట చలపతి అసలు పేరు రామ చంద్రారెడ్డి. ఆయనది ఉమ్మడి చిత్తూరు జిల్లా. 2008 ఫిబ్రవరి 15న ఒడిశాలోని నయాఘర్ జిల్లాలో భద్రతా బలగాలపై జరిగిన దాడికి అతనే సూత్రధారి. ఆ దాడిలో 13 మంది భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. దాడికి స్కెచ్ వేస్తే చలపతి వ్యూహాలు చాలా పకడ్బందీగా ఉండేవి. నయాగఢ్ దాడికి ముందు కూడా మావోయిస్టులు అడవి లోపలికి వచ్చే అన్ని రోడ్లపై పెద్దపెద్ద చెట్లను, కర్ర దుంగలను అడ్డుగాపడేశారు. ఆ తర్వాత భద్రతా బలగాలపై దాడికి పాల్పడి, అక్కడి నుంచి పారిపోయారు. భద్రతా బలగాలు రోడ్లపై ఉన్న చెట్లు, కర్ర దుంగలను తొలగించుకుంటూ అడవుల్లోకి వెళ్లేసరికి చలపతి టీమ్ జారుకుంది. కాగా అప్పట్లో ఆ దాడి చేయాలని చలపతిని ఆదేశించింది మావోయిస్టు అగ్రనేత, దివంగత రామక్రిష్ణ అని తదుపరి పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.



## దావోస్‌లో సీఎం రేవంత్ బిజీ బిజీ...

**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 22:** దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో తొలి రోజునే భారీ పెట్టుబడులు సమీకరించిన తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం. బుధవారం పలు అంతర్జాతీయ దిగ్గజ కంపెనీల పారిశ్రామికవేత్తలతో సమావేశమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుతో పాటు అధికారులు విప్రో, సన్ పెట్రో కెమికల్స్, జేఎస్ డబ్ల్యు గ్రూప్, లోంజా గ్రూప్, మిత్రా ఎనర్జీ, టిల్ మన్ గ్లోబల్ హెూల్డింగ్స్, బ్లాక్ స్టోన్ కంపెనీలతో ఈ రోజు చర్చలు జరిపారు. చర్చల అనంతరం రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి మరిన్ని కీలకమైన ఎంవోయూలు చేసుకుంది. బిల్డింగ్ రీజనరేటివ్ అండ్ సర్క్యులర్ ప్లేసేస్' థీమ్ తో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఏర్పాటు చేసిన సదస్సులో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.



## సిఇఒల్లో 6 శాతమే మహిళలు

**న్యూఢిల్లీ :** భారత సంతతికి చెందిన చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ)ల్లో కేవలం ఆరు శాతం మంది మాత్రమే మహిళలు ఉన్నారు. హెచ్‌ఎస్‌బిసి హురున్ గ్లోబల్ ఇండియన్ లిస్ట్ 2024ను మంగళవారం విడుదల చేసింది. ఆ వివరాలు.. ప్రపంచవ్యాప్తంగా భారత సంతతికి చెందిన సిఇఒల్లో మహిళల ప్రాతినిధ్యం అత్యంత తక్కువగా ఉంది. ఈ లిస్టులో 200 కంపెనీలను ఎంపిక చేయగా.. 226 మంది సిఇఒలు ఉన్నారు. ఇందులో కేవలం 12 మంది మాత్రమే అంటే ఆరు శాతానికి సమానంగా మాత్రమే మహిళలకు అవకాశాలు దక్కాయి. 400 మందిని సర్వే చేసి ఈ రిపోర్ట్‌ను రూపొందించింది. ఇందులో ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రభావవంతమైన భారతీయ సంతతికి చెందిన వ్యక్తులను గుర్తించింది. కంపెనీ విలువను బట్టి ర్యాంకింగ్‌లను ఇచ్చింది. ఇందులో ఎక్కువ మంది అమెరికన్ కంపెనీల్లోనే పని చేయడం విశేషం. అమెరికాలో 80 శాతం, బ్రిటన్‌లో 5 శాతం, యుఎఇలో 4 శాతం చొప్పున మంది స్థిరపడ్డారు. ఆయా కంపెనీల మొత్తం విలువ 10 లక్షల కోట్ల డాలర్లు ఉంటుందని నివేదిక అంచనా. జాబితాలో సాఫ్ట్‌వేర్, ఫైనాన్స్, ఎఐ సహా వివిధ పరిశ్రమలకు చెందిన వ్యక్తులు ఉన్నారు. 87 మంది సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీలకు చెందినవారు ఉండగా.. ఆ తర్వాత ఫైనాన్స్, హెల్త్‌కేర్ రంగాల వారు ఉన్నారు. టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ సత్య నాదెళ్ల అగ్రస్థానంలో నిలువగా.. ఆ తర్వాత స్థానాల్లో ఆల్ఫాబెట్ సుందర్ పిచారు, యూట్యూబ్ సిఇఒ నీల్ మోహన్‌లు ఉన్నారు. ఫ్రెంచ్ లగ్జరీ ఫ్యాషన్ ఉత్పత్తుల కంపెనీ ఛానల్ సిఇఒ లీనా నాయర్ భారత సంతతికి చెందిన అత్యంత ప్రభావవంతమైన మహిళగా గుర్తింపు పొందారు. బ్రిటిష్ ఇండియన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ లీనా నాయర్ జనవరి 2022 నుండి ఛానల్‌కు నేతృత్వం వహిస్తున్నారు. నాయర్ హయాంలో ఫ్రెంచ్ లగ్జరీ హౌస్ ఆదాయం సంవత్సరానికి 16 శాతం పెరిగి 2023లో 19.7 బిలియన్లకు చేరుకుంది. ఇంతక్రితం ఆమె యూనిలీవర్‌లో 30 ఏళ్లు పని చేసింది. ఈ జాబితాలో అతి పిన్న వయస్కురాలుగా కమ్యూన్ సహ వ్యవస్థాపకుడు, సిఇఒ అయినా తనరు టాండన్ నిలిచారు. ఆమె కేవలం 27 సంవత్సరాల వయసులోనే ఈ జాబితాలో చోటు సంపాదించుకుంది. కమ్యూన్ యుఎస్ కస్టమర్లకు హెల్త్‌కేర్ ఆపరేటింగ్ సిస్టమ్‌ను అందిస్తుంది. జాబితాలోని టాప్ 10 వ్యక్తులు మొత్తం జాబితాలోని వారి విలువలో 73 శాతం వాటాను కలిగి ఉండటం గమనార్హం.

## తెలంగాణలో కేదార్‌నాథ్ తరహా ఆలయ నిర్మాణంపై వివాదం



**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 22 :** మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లా యెల్లంపేట్ గ్రామంలో కేదార్‌నాథ్ , బద్రీనాథ్ ఆలయ నమూనాల నిర్మాణంపై వివాదం రాజుకుంది. ఈ నిర్మాణాలతో చార్‌ధామ్ పవిత్రతకు భంగం వాటిల్లుతుందని, కేదార్‌నాథ్ , బద్రీనాథ్ ప్రశస్తి దెబ్బతినే ప్రమాదముందని నిర్వాహకులకు బద్రీనాథ్ , కేదార్‌నాథ్ ఆలయ కమిటీ నోటీసులు పంపించింది. వెంటనే ఆలయ నిర్మాణాలను ఆపాలని , లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 15 రోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీసులు ఇచ్చారు.దక్షిణేశ్వర్ కేదార్‌నాథ్ మందిర్‌కు ఆదివారం తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శంకుస్థాపన చేస్తారు. దీనిపై కేదార్‌నాథ్ ఆలయకమిటీ అనవసరంగా రాద్ధాంతం సృష్టిస్తోందన్నారు దక్షిణేశ్వర్ కేదార్‌నాథ్ మందిర్ ట్రస్ట్ ఛైర్మన్ జైపాల్‌సింగ్ నయాల్. కేదార్‌నాథ్ ఆలయానికి దీనికి పోలిక లేదని స్పష్టం చేశారు.అయితే ఈ నోటీసులపై దక్షిణేశ్వర్ కేదార్‌నాథ్ మందిర్ ట్రస్ట్ స్పందించింది. తాము కేదార్‌నాథ్ , బద్రీనాథ్ ఆలయాల గౌరవానికి భంగం కలిగించడం లేదని స్పష్టం చేసింది. తిరుపతి వెంకన్నకు దేశవ్యాప్తంగా ఎన్నో ఆలయాలు ఉన్నాయని , వాటిపై తిరుమల ట్రస్ట్ ఎప్పుడు అభ్యంతరం వ్యక్తం చేయలేదన్నారు. తమ ఆదాయం తగ్గుతుందన్న అపోహతో కేదార్‌నాథ్ ఆలయానికి చెందిన కొందరు అపోహలు సృష్టిస్తున్నారని ఆరోపించారు.

# ఆదివాసులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి


## - ప్రజావాణి నోడల్ అధికారి దివ్య దేవరాజన్ కి తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం వినతి

అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఆదివాసులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ప్రతినిధులు మంగళవారం ప్రజావాణి నోడల్ అధికారి దివ్య దేవరాజన్ గారికి వినతి పత్రం అందించారు. తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు, భద్రాచలం మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబూరావు, పూసం సచిన్ మాట్లాడుతూ.. ఇల్లు లేని ప్రతి ఆదివాసి కుటుంబానికి ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి 10 లక్షలు రూపాయలు అందజేయాలని అన్నారు. ఆదివాసుల అసైన్మెంట్ భూములను తిరిగి అసైనీలకి అన్ని హక్కులతో పునరుద్ధరణ చేయాలని కోరారు. భూ సేకరణ చట్టం 2013 ప్రకారం భూములను సేకరించినప్పుడు అసైన్డ్ భూములకు పట్టా భూములతో సమానంగా పరిహారం చెల్లించాలని అన్నారు. అటవీ హక్కుల



చట్టాన్ని పటిష్టంగా అమలుచేసి అర్హులైన అందరికీ పోడు భూముల పట్టాలు పంపిణీ చేయాలని కోరారు. ప్రతి ఆదివాసి గూడెం గ్రామపంచాయతీలకు ఏటా 25 లక్షల రూపాయలు కేటాయించాలని అన్నారు. ఆదివాసి కార్పొరేషన్ ఏర్పాటు చేసి కార్పొరేషన్ కు 500 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయాలని అన్నారు. ఆదివాసి కుటుంబాలకు 12 లక్షల రూపాయల ఆర్థిక సాయం అంబేద్కర్ అభయహస్తం పేరుతో అందజేయాలని కోరారు. బడ్జెట్లో జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించి ఖర్చు చేయాలని అన్నారు. అన్ని ఐటీడీఏ కేంద్రాలలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను స్థాపించాలని అన్నారు. ఆదివాసి విద్యార్థులు పదవ తరగతి పాస్ అయితే పదివేల రూపాయలు ఇంటర్ పాస్ అయితే 15వేల రూపాయలు గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే 25 వేల రూపాయలు పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే లక్ష రూపాయలు అందజేయాలని అన్నారు. ఎంఫిల్, పిహెచ్డి పూర్తిచేసిన ఆదివాసి యువతకు ఐదు లక్షల రూపాయలు అందజేయాలని అన్నారు. ప్రతి మండలంలో ఒక గురుకులం ఉండేలా ఆదివాసి రెసిడెన్షియల్ స్కూల్లో ఏర్పాటు చేయాలని అన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తిరిగి ప్రవేశపెట్టడంతో పాటు గ్రాడ్యుయేషన్ పోస్టు గ్రాడ్యుయేషన్ చదివే ఆదివాసి విద్యార్థులందరికీ హాస్టల్ సదుపాయం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవి కుమార్, లంక రాఘవులు, ఎరామ పున్నం, అత్రం తనుష్, సహాయ కార్యదర్శులు పోలెం రాజేందర్, కారం పుల్లయ్య, కోట శ్రీనివాస్, గొంది రాజేష్, తొడసం శంభు, రాష్ట్ర కమిటీ సభ్యులు కోరేంగ మాలశ్రీ, బైరి సోమేష్, గౌరీ నాగేశ్వరరావు, మడవి రమేష్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# వేద పాఠశాల విద్యార్థుల మృతి పట్ల సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి



**అమరావతి జనవరి 22 :** కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మంత్రాలయం వేద పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు మృతి చెందడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతిని వ్యక్తపరిచారు. హంపీకి వెళ్తూ పొరుగు రాష్ట్రంలో ప్రమాదానికి గురైన వారికి అవసరమైన వైద్య సాయం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఎంతో భవిష్యత్తు ఉన్న వేద విద్యార్థుల అకాల మరణంతో తీవ్ర శోకంలో ఉన్న వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వేద విద్యార్థులతో పాటు డ్రైవర్ కుటుంబాన్ని కూడా ఆదుకుంటామని ట్విటర్‌లో పేర్కొన్నారు. కర్ణాటక రోడ్డు ప్రమాదంలో కర్నూలు జిల్లా వాసుల మృతి పట్ల మంత్రి రాంప్రసాద్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ట్రంప్ నిర్ణయంతో అప్రమత్తమైన భారత్..

## వారిని వెనక్కి రప్పించే యోచనలో కేంద్రం..!

**న్యూఢిల్లీ జనవరి 22 :** అగ్రరాజ్యం అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా యూఎస్‌లో నివసిస్తున్న వివిధ దేశాలకు చెందిన అక్రమ వలసదారులపై కఠిన వైఖరిని అవలంభిస్తున్నారు. ఆయా దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై అధిక పన్ను విధిస్తున్నారు. తద్వారా వలసలను తగ్గించొచ్చని అధ్యక్షుడు భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో ట్రంప్ చర్యలతో భారత్ ఆచుతూచి నిర్ణయాలు తీసుకుంటోంది. అగ్రరాజ్యంతో సుదీర్ఘకాలంగా కొనసాగుతూ వస్తోన్న దౌత్య, ఆర్థిక, వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారించింది. వాటిపై ఎలాంటి దుష్ప్రభావం పడకుండా జాగ్రత్త పడుతోంది. ట్రంప్ పాలనకు సహకరించేలా నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న తమ పౌరులను స్వదేశానికి రప్పించేందుకు భారత్ యోచిస్తున్నట్లు సమాచారం.సరైన పత్రాలు లేకుండా దాదాపు 18,000 మంది భారతీయులు అమెరికాలో అక్రమంగా నివసిస్తున్నట్లు కేంద్రం గుర్తించింది. అయితే, వాస్తవానికి ఆ సంఖ్య మరింత ఎక్కువ కూడా ఉండొచ్చని అంచనా. తాజాగా కొత్త అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాల నేపథ్యంలో వాళ్లందరినీ వెనక్కి పిలిపించాలని



కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. దీనికోసం ఓ సమగ్ర ప్రణాళికను రూపొందించబోతోందని పేర్కొన్నారు.కాగా, ఎన్నికల ప్రచారంలో అక్రమ వలసదారులపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అక్రమ వలసదారులను ర్యాడికల్స్, టెర్రరిస్టులుగా అభివర్ణించారు. అలాంటి వాళ్లు అమెరికా గడ్డపై నివసించేందుకు ఏమాత్రం అర్హులు కాదని వ్యాఖ్యానించారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే వలసలపై ఉక్కుపాదం మోపుతానని ప్రకటించారు. అందుకు అనుగుణంగానే బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఆచరణలో పెట్టేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే జన్మతః పౌరసత్వ హక్కును కూడా రద్దు చేశారు.అమెరికా పౌరులకు పుట్టిన వారికే కాకుండా.. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా అమెరికా పౌరసత్వం లభిస్తుంది. 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ ప్రకారం అప్పటి నుంచి ఈ జన్మతః పౌరసత్వ విధానం కొనసాగుతున్నది. అయితే, దీన్ని రద్దు చేస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. 'అక్రమ వలసదారులకు, తాత్కాలిక వీసాపై అమెరికాకు వచ్చిన వారికి పుట్టే పిల్లలకు లభించే జన్మతః పౌరసత్వాన్ని మా ఫెడరల్ ప్రభుత్వం గుర్తించబోదు' అని ట్రంప్ ప్రకటించారు.ఈ నిర్ణయంతో లక్షలాది మంది భారతీయులపై తీవ్ర ప్రభావం చూపించనున్నట్టు నిపుణులు చెప్తున్నారు. ఇక ట్రంప్ చర్యల నేపథ్యంలో అప్రమత్తమైన భారత ప్రభుత్వం భారతీయులను తిరిగి వెనక్కి రప్పించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేసింది.

# భూమి లేని పేదలందరినీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రూ 12,000 లబ్ధిదారులుగా ఎంపిక చేయాలి

**- ఉపాధి జాబ్ కార్డు, 20 రోజుల పని దినాల నిబంధనలు ఎత్తివేయాలని గ్రామసభల్లో నిరసన తెలపండి**

**- భూమిలేని పట్టణ పేదలకు ఈ పథకాన్ని వర్తింప చేయాలి**

**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ**

ఇందిరమ్మ భరోసా లబ్ధిదారులకు కచ్చితంగా ఉపాధి జాబ్ కార్డు , 20 రోజులు పని దినాలు ఉండాలి అనే నిబంధనలను తొలగించాలని, భూమి లేని పేదలందరిని అర్హులుగా గ్రామసభల్లో ప్రకటించాలని రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభల్లో నిరసనలను తెలియజేసి దరఖాస్తులు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపునిస్తున్నది . ప్రభుత్వం ఆర్భాటంగా తీసుకున్న ప్రజా పాలన దరఖాస్తులలో భూమిలేని వ్యవసాయ కార్మికులు ఎంతమంది ఉన్నారో ప్రభుత్వం బహిరంగ ప్రకటన చేయాలని కోరుతున్నాం కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు భూమి లేని పేదలందరికీ ఇందిరమ్మ భరోసా ఇస్తామన్న వాగ్దానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. గ్రామ సభల్లో 20 మంది 30 మందిని మాత్రమే లబ్ధిదారులుగా ప్రకటించే చర్యలకు స్వస్తి పలకాలని కోరుతున్నాం. మన రాష్ట్రంలో ప్రభుత్వ లెక్కల ప్రకారం 52.78 లక్షల జాబ్ కార్డులలో 1, 11, 31, 284 మంది కూలీలు పని కోసం పేర్లు నమోదు చేసుకొని ఉన్నారు . వీరిలో గత సంవత్సరం 56, 78, 097 మంది కూలీలకు మాత్రమే పనిని కల్పించారు . పని చేయడానికి సిద్ధంగా ఉన్న సగం మందికి పైగా ప్రభుత్వం పని చూపలేకపోయింది. ఇప్పుడు ప్రభుత్వం ఉపాధి కార్డు , పని దినాలను లబ్ధిదారులకు క్రైటీరియాగా తీసుకోవడం అంటే లబ్ధిదారుల సంఖ్యను కుదించటం తోపాటు నిజమైన వ్యవసాయ కూలీలుగా ఉన్న అనేకమందిని ఈ పథకానికి దూరం చేయడమే అవుతుంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఈ పది ఏండ్ల కాలంలో ఒక్క జాబు కార్డు కూడా ప్రభుత్వం ఇవ్వలేదు. పాత కార్డులలో కొత్తగా ఏది వచ్చిన పిల్లల పేర్లను యాడ్ చేసే అవకాశం కూడా కల్పించలేదు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ఉపాధి హామీ పనిని పేదలకు దూరం చేయడానికి అనేక విధాన పరమైన చర్యలు చేపట్టింది. ఉపాధి జాబ్ కార్డు ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ లో నంబర్ల లింకు పేరుతో ఈ కాలంలో 7.5 కోట్ల జాబ్కారులను తొలగించారు. మన తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా నగర పంచాయతీలు , మండల కేంద్రాలు , మున్సిపల్ కార్పొరేషన్ లు ఏర్పాటు పేరుతో అనేక గ్రామాలను విలీనం చేయడం వలన లక్షలాది మంది జాబ్ కార్డులు , పనిని కోల్పోయారు . పని ప్రదేశంలో ఉదయం సాయంత్రం ఫోటోల అప్లోడింగ్ పేరుతో ఆన్లైన్ మస్టర్ పద్ధతి అమలు చేశారు. ఫలితంగా పనిచేసిన కూలీల ఫోటోలు ఆన్లైన్లో అప్లోడ్ కాకపోవడంతో జాబ్ కార్డులలో పని దినాలు నమోదు కాని వారు లక్షల మంది ఉన్నారు. పని కోసం దరఖాస్తు పెట్టుకున్న వారిలో ఒంటరి మహిళలు, ముసలివారు, వికలాంగుల ఉన్నారనే నెపంతో అనేకమందికి ప్రభుత్వ అధికారులు పని చూపలేదు. పట్టణ పేదలకు ఉపాధి పని పెడతామన్న గత టిఆర్ఎస్ పాలకుల మాటలు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానం నీటి మూటలుగానే మిగిలాయి తక్షణమే ప్రభుత్వం పునరాలోచన చేసి పట్టణ పేదలను కూడా ఈ పథకానికి లబ్దారులుగా ఎంపిక చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

# రైతు ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే

**- రేవంత్ అనాలోచిత నిర్ణయాలతోనే అన్నదాతల ఆత్మహత్యలు**

**- తమ కమిటీ వెనుక రాజకీయం లేదు. కేవలం రైతు సంక్షేమం కోసమే అధ్యయన కమిటీ**

**- ఈ 24 నుంచి నెల రోజల పాటు రాష్ట్ర మంతటా కమిటీ పర్యటన**

**- లక్ష కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాల్లో వేసిన ముఖ్యమంత్రి భారతదేశంలో కేసీఆర్ ఒక్కరే**

**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 22 :** ౖతు ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే అన్నారు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు. రేవంత్ ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలు, ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతోనే అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని విమర్శించారు. రైతు ఆత్మహత్యలపై వేసిన తమ కమిటీ వెనుక ఎలాంటి రాజకీయ ఉద్దేశ్యం లేదన్న కేటీఆర్, కేవలం రైతాంగానికి అండగా నిలబడాలన్న ఆలోచన తప్ప ఇంకేం లేదన్నారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాసంలో సమావేశమైన అధ్యయన కమిటీ తొలి సమావేశం తరువాత మీడియాతో మాట్లాడిన కేటీఆర్, ఆదిలాబాద్ బ్యాంకులో ఆత్మహత్య చేసుకున్న రైతు విషాద ఘటనే ఈ కమిటీ వేయడానికి కారణమని చెప్పారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ గారి ఆదేశం మేరకు ఏర్పాటైన ఈ కమిటీ ఈ నెల 24వ తారీఖు నుంచి పూర్వ ఆదిలాబాద్ జిల్లా నుంచి పని ప్రారంభిస్తుందన్నారు. రాబోయే నెల రోజులపాటు అన్ని జిల్లాలలో అన్ని వర్గాల రైతులను కలిసి రుణమాఫీ ఎంత మేరకు జరిగింది? అసలు రాష్ట్రంలో ఏం జరుగుతుంది? కరెంటు సరఫరా ఎలా ఉంది? సాగు పరిస్థితి ఎలా ఉంది? మద్దతు ధర దొరకుతుందా? బోనస్ ఏమైంది? కొనుగోలు కేంద్రాలు ఏమయ్యాయి? రైతు వేదికలు పనిచేస్తున్నాయా? వంటి అంశాలను అధ్యయనం చేస్తుందన్నారు. రైతాంగం ఎదుర్కుంటున్న సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించడంతో పాటు ఆత్మహత్యలకు కారణాలను అధ్యయనం చేసి



నివేదికను రూపొందిస్తుందన్నారు. ఆ నివేదికను బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ తో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తుందన్నారు. రైతు డిక్లరేషన్ పేరిట రాహుల్ గాంధీ నాయకత్వంలో వరంగల్ వేదికగా రైతులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలను ఇచ్చిందన్నారు కేటీఆర్. 2 లక్షల రుణమాఫీ, 15 వేల రైతు భరోసా, మద్దతు ధర, బోనస్ ఇవ్వడంతో పాటు విస్తారంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేస్తామని చెప్పిన కాంగ్రెస్ హామీలను నమ్మి రైతులు ఆ పార్టీకి అధికారాన్ని అప్పగించారన్నారు. అయితే ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ దారుణంగా విఫలమైందన్నారు. రైతుల పట్ల కెసిఆర్ గారికున్న ప్రేమ, ఆర్తి ప్రస్తుత పాలకుల్లో మచ్చుకైనా కనిపించడం లేదన్నారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదన్న పెద్దల మాటను వందకు వంద శాతం నమ్మి అందుకు తగ్గట్టుగానే 65 శాతం మంది ప్రజలు ప్రత్యక్షంగా ఆధారపడిన వ్యవసాయరంగ సంక్షేమానికి కేసీఆర్ గారు ఎన్నో కార్యక్రమాలను అమలుచేశారని చెప్పారు. రైతు బంధు, రుణమాఫీ పేరుతో లక్ష కోట్ల రూపాయలను నేరుగా 70 లక్షల రైతుల ఖాతాల్లో వేసిన ఏకైక ముఖ్యమంత్రి భారత దేశ చరిత్రలో కేసీఆర్ ఒక్కరే అన్నారు. కెసిఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతుల్లో ఆత్మవిశ్వాసం అపారంగా ఉండేదని కేటీఆర్ తెలిపారు. రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్తు, భూమిశిస్తు రద్దు, నీటి తీరువ రద్దు, చిన్న నీటి వనరులైన చెరువులను కాపాడే మిషన్ కాకతీయ, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టు నిర్మాణాలతో స్వతంత్ర భారత చరిత్రలో ఇప్పటివరకు ఎవరూ చేయని విప్లవాత్మక పనులను రైతుల కోసం కేసీఆర్ గారు చేశారని చెప్పారు. రైతు ఆత్మహత్యలను గణనీయంగా తగ్గించిన రాష్ట్రంగా తెలంగాణను కేంద్రప్రభుత్వమే పార్లమెంటులో ప్రశంసించిందన్నారు. ఒకే అబద్ధాన్ని వందసార్లు చెప్తే నిజమవుతుందన్న అపోహలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్న కేటీఆర్, తమ హయాంలో 6 లక్షల 47 వేల పైచిలుకు రేషన్ కార్డులను మీ-సేవ కార్యాలయాల్లో ఇచ్చామన్నారు. ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న పబ్లిసిటీ పిచ్చి తమకు లేదన్నారు. రుణమాఫీ, రైతుబంధు గురించి గ్రామసభల్లో ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు ప్రభుత్వం దగ్గర సమాధానం లేదన్నారు. ప్రజలంతా స్వచ్ఛందంగా ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారన్న కేటీఆర్, ఆ ఆందోళల్లో ఎక్కడా తమ పార్టీ నేతలు లేరన్నారు. హోంమంత్రి లేకపోవడంతో రాష్ట్రంలో శాంతిభద్రతలు పడకేశాయని కేటీఆర్ విమర్శించారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా ప్రతిపక్షాల మీద అక్రమకేసులు బనాయించడం, సోషల్ మీడియా పోస్టులకు భయపడి అరెస్టుల చేసే తాపత్రయం సిఎం రేవంత్ ది అన్నారు. ముఖ్యమంత్రి ప్రాధాన్యం ఫార్ములా కేసైతే, తమ ప్రాధాన్యత ఫార్మర్ అన్నారు. హైకోర్టు తీర్పుకు అనుగుణంగా త్వరలోనే నల్లగొండలో రైతు ధర్నా నిర్వహిస్తామన్నారు.

TEL:T/TG/2024/0814
మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



# బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు హైకోర్టు అనుమతి

**హైదరాబాద్ జనవరి 22 :** నల్లగొండ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. ఈ నెల 28న నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్‌లో రైతు ధర్నా నిర్వహించుకునేందుకు బీఆర్ఎస్ పార్టీకి కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రైతు ధర్నా నిర్వహించేందుకు కోర్టు అనుమతిచ్చింది. ఈ బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, పలువురు నాయకులు హాజరు కానున్నారు.కాంగ్రెస్ సర్కార్ రైతులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 21న నల్లగొండలో బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన రైతు మహాధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించి జిల్లా నాయకులు ఏర్పాట్లు పూర్తి చేసినప్పటికీ, జిల్లాలో గ్రామ సభలు, సంక్రాంతి రద్దీ కారణంగా బందోబస్తు ఇవ్వలేమంటూ జిల్లా పోలీసులు ధర్నాకు అనుమతి నిరాకరించారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ రైతు ధర్నా అనుమతి కోసం హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు.. బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.



# అధ్యక్షుడి నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని కాలిఫోర్నియా అటార్నీ జనరల్

**- అమెరికాలో జన్మతః పౌరసత్వం రద్దుపై న్యాయపోరాటం**

**వాషింగ్టన్ జనవరి 22 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారం చేపట్టిన మొదటి రోజే పలు కీలక ఉత్తర్వులు జారీ చేశారు. చెప్పినట్టుగానే వలసలను కట్టడి చేసే దిశగా కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇందులో జన్మత వచ్చే పౌరసత్వం రద్దు కూడా ఒకటి. దీనిపై డెమోక్రటిక్ పార్టీ నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోంది. వారి పాలనలో ఉన్న 22 రాష్ట్రాలు ఈ నిర్ణయాన్ని న్యాయస్థానాల్లో సవాల్ చేశాయి. 22 రాష్ట్రాలు కలిపి రెండు వేర్వేరు వ్యాజ్యాలు దాఖలు చేశాయి. అధ్యక్షుడి నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని కాలిఫోర్నియా అటార్నీ జనరల్ వెల్లడించారు. ఈ ఉత్తర్వులను అమల్లోకి రాకుండా వెంటనే నిలిపివేయాలని తమ వ్యాజ్యంలో కోర్టును కోరారు. సరైన పత్రాలు లేకుండా అమెరికాలో నివసిస్తున్న వారు దాదావు 1.40 కోట్ల మంది ఉంటారని అంచనా.వీరిలో భారతీయుల సంఖ్య సుమారు 7.25 లక్షలు. మెక్సికో సాల్విడార్ ప్రజల తరువాత ఎక్కువగా ఉన్నది మనవారే. ఎన్నికల ప్రచారం నుంచి ఇలాంటి వారి విషయంలో పదేపదే తన వైఖరిని ట్రంప్ వెల్లడించారు. బాధ్యతలు చేపట్టాక స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే ఆ చిన్నారులకు పౌరసత్వాన్ని అందించే చట్టాన్ని ట్రంప్ రద్దు చేశారు. ఆ దేశ రాజ్యాంగంలో 14 వ సవరణ ప్రకారం పిల్లలకు ఈ హక్కు సంక్రమిస్తుంది. దీనిపై ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. ఆ దేశ జనాభాలో సుమారు 50 లక్షల ( 1.47 శాతం )మంది భారతీయులున్నారు. వీరిలో మూడోవంతు మంది అమెరికాలో పుట్టిన వారే. మిగిలిన వారంతా వలసదారులు. న్యాయపరంగా ఎలాంటి అవరోధం లేకపోతే సంతకం చేసిన 30 రోజుల్లో ఈ ఉత్తర్వు అమలు లోకి వస్తుంది.

# అంతరిక్షం నుంచి మహాకుంభ మేళా ..

**బెంగళూరు జనవరి 22 :** పన్నెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే మహా కుంభమేళాకు జనం పోటెత్తుతున్నారు. 45 రోజుల పాటు సాగే కుంభమేళాలో దాదాపు 40 కోట్ల మంది పాల్గొంటారని అధికారుల అంచనా. అందు కోసం ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం భారీ ఎత్తున ఏర్పాటు చేసింది. ప్రభుత్వం టెంట్ సిటీని నిర్మించి భక్తులకు వసతి సదుపాయం కల్పించింది. సాధువుల నుంచి సామాన్యుల వరకు టెంట్లలో బస చేస్తున్నారు, వాటితో పాటు భక్తుల కోసం ప్రభుత్వం ఇతరత్రా ఏర్పాట్లు చేసింది. వాటన్నిటి కోసం చేపట్టిన నిర్మాణాలతో మహాకుంభ్ నగర్ ఒక భారీ నగరాన్ని తలపిస్తోంది. మహా కుంభమేళాకు సంబంధించి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) తాజాగా పలు చిత్రాలు విడుదల చేసింది.అంతరిక్షం నుంచి కుంభమేళా ప్రాంతాన్ని ఉపగ్రహాలు తీసిన ఫోటోలను ఇస్రో సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఆ ఫోటోల ప్రకారం, నిరుడు ఏప్రిల్‌లో ఆ ప్రాంతం నిర్మానుష్యంగా, బీడు భూములను తలపించేలా కనిపించింది. డిసెంబర్ 22న తీసిన ఫోటోల్లో ఆ ప్రాంతంలో నిర్మాణాలు ప్రత్యక్షమయ్యాయి. టెంట్ల నిర్మాణం గత డిసెంబర్‌లోనే మొదలైంది. తాత్కాలికంగా శివాలయ పార్కును కూడా అధికారులు ఏర్పాటు చేశారు. దానిలో భారతదేశ పటం కనిపించడం విశేషం. ఈ నెల 10న తీసిన ఫోటోల్లో మహా కుంభ్ నగర్‌లో నిర్మాణాలు భారీగా పెరిగిపోవడం చూడవచ్చు. మరి మూడు రోజుల్లో కుంభమేళా ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ నెల 10 నాటికే సాధువులతో పాటు సామాన్యులు పెద్ద సంఖ్యలో త్రివేణి సంగమం వద్దకు చేరుకున్నారు. కాగా, మహా కుంభ్ నగర్‌లో దాదాపు లక్షన్నర టెంట్లు నిర్మించామని, వాటిలో మూడు వేల కిచెన్‌లు, అదనంగా లక్షా 45 వేల రెస్ట్ రూమ్‌లు, 99 పార్కింగ్ లాట్‌లు ఏర్పాటు చేశామని అధికారులు తెలియజేశారు.

# భూపాల్ రెడ్డిపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రశ్నిస్తే కేసులు, లేదంటే దాడులు**

**- నిందితులపై చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఫిర్యాదు**

**నల్గొండ (మన వెలుగు) జనవరి 22:** ఎస్పీని కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, మాజీ కార్పోరేషన్ చైర్మన్లు నిన్న నల్గొండలో కాంగ్రెస్ నేతలు దాడి చేసిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి గారిని నేడు వారి నివాసంలో మాజీ కార్పోరేషన్ చైర్మన్లు మేడే రాజీవ్ సాగర్, దేదిమెట్ల బాల్ రాజ్, పల్లె రవి కుమార్ గౌడ్, రామచంద్రు నాయక్ లు పరామర్శించారు. అనంతరం నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కు నిన్న దాడి చేసిన కాంగ్రెస్ నేతలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఫిర్యాదు అందజేయడం జరిగింది. నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ వేరే సమావేశంలో ఉంటే దాదాపు 2 గంటలు నీరిక్షించి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ మాట్లాడుతూ కాంగ్రెస్ కు పాలన చేతకాకనే బీఆర్ఎస్ పై దాడులకు పాల్పడుతుందని మండిపడ్డారు. నల్డొండ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మీద కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. మాజీ ఎమ్మెల్యే పైగా దివ్యాంగుడైన భూపాల్ రెడ్డి మీద దాడిని జాతీయ మానవ హక్కుల కమీషన్, జాతీయ వికలాంగుల కమీషన్ దృష్టికి తీసుకు పోతామని స్పష్టం చేశారు. ప్రశ్నిస్తే పోలీసుల చేత అక్రమ అరెస్టులు, లేదంటే కాంగ్రెస్ గుండాల చేత దాడులు చేయించడం సర్కార్ కు పరిపాటిగా మారిందన్నారు. కాంగ్రెస్ ఎన్ని నిర్భంధాలు, దాడులు చేసిన ప్రజల పక్షాన ప్రశ్నించడం మాత్రం ఆపమని స్పష్టం చేశారు. ఈనెల 28న నల్గొండ క్లాక్ టవర్ వద్ద నిర్వహించే రైతు మహాధర్నాను విజయవంతం చేద్దామన్నారు.

# బీజేపీకి షాక్.. మద్దతు ఉపసంహరించుకున్న బీహార్ సీఎం నితీశ్ కుమార్

**మణిపూర్ జనవరి 22 :** బిజేపీ కి బీహార్ ముఖ్యమంత్రి, జేడీయూ అధినేత నితీశ్ కుమార్ షాకిచ్చారు. ఏడాదిన్నరగా జాతుల మధ్య ఘర్షణలతో అట్టుడుకుతున్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్ లో బీజేపీ నేతృత్వంలోని బీరెన్ సింగ్ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్నారు. ఆ రాష్ట్రంలో జేడీయూకి కేవలం ఒకే ఒక్క ఎమ్మెల్యే ఉన్నారు. మేఘాలయాలో అధికారంలో ఉన్న కాన్రాడ్ సంగ్మా నేతృత్వంలోని నేషనల్ పీపుల్స్ పార్టీ సైతం కొన్ని నెలల క్రితమే మణిపూర్‌లో బీజేపీ ప్రభుత్వానికి మద్దతు వెనక్కి తీసుకున్న విషయం తెలిసిందే. నిర్ణయం ప్రకటించిన నెలల వ్యవధిలోనే నితీశ్ కుమార్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.కాగా, మణిపూర్‌లో 2022 అసెంబ్లీ ఎన్నికల్లో జేడీయూ ఆరు స్థానాలను గెలుచుకుంది. ఆ తర్వాత కొన్ని నెలలకే అధికార పార్టీ సంఖ్యను పటిష్టం చేస్తూ ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరారు. దీంతో ప్రస్తుతం అక్కడ జేడీయూకి కేవలం ఒక్క ఎమ్మెల్యే మాత్రమే మిగిలారు. ఇక 60 మంది సభ్యులున్న మణిపూర్ అసెంబ్లీలో ప్రస్తుతం బీజేపీకి 37 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. ఈ నేపథ్యంలో నితీశ్ పార్టీ నిర్ణయంతో బీరెన్ సింగ్ ప్రభుత్వంపై ఎలాంటి ప్రభావం చూపదు. కానీ కేంద్రంలోని బీజేపీకి, బీహార్‌లో జేడీయూ కీలక మిత్రపక్షంగా ఉన్న విషయం తెలిసిందే. దీంతో ఈ అంశం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు బీజేపీకి నితీశ్ కుమార్ మద్దతు ఎందుకు ఉపసంహరించుకున్నారనే విషయంపై స్పష్టతలేదు.



# రెసిడెన్షియల్ జోన్‌ల ఏర్పాటు ప్రణాళికలపై సీఎస్ సమీక్ష

**హైదరాబాద్, జనవరి 22 :** ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి బుధవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో సమావేశమై హైకోర్టు భవనాలు, తెలంగాణ భవన్, ఉస్మానియా ఆస్పత్రి, ప్రాంతీయ రింగ్‌రోడ్డు (ఉత్తరం), ఇందిరా మహిళా శక్తి భవనాలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తదితర అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఉస్మానియా జనరల్ ఆసుపత్రి భవనాల నిర్మాణం, అకడమిక్ బ్లాక్‌లు, రెసిడెన్షియల్ జోన్‌ల ఏర్పాటు ప్రణాళికలపై సీఎస్ చర్చించారు. ఆసుపత్రి ప్రాంగణం పరిసరాలలోని పెట్రోల్ బంక్‌లు తొలగించేందుకు రెవెన్యూ, పౌర సరఫరాలు, పోలీసు శాఖలతో సంయుక్త తనిఖీ చేయాలని హైదరాబాద్ కలెక్టర్‌ను ఆదేశించారు. 16 ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం ఇప్పటికే ప్రారంభమైందని, మరో ఆరు భవనాల నిర్మాణాలు వారం రోజుల్లో ప్రారంభమవుతాయని ఆమె తెలిపారు. ఈ భవనాలన్నీ సెప్టెంబర్ చివరి నాటికి పూర్తవుతాయని సి.ఎస్ తెలిపారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కు సంబంధించి పరిపాలన, అకడమిక్ స్ట్రక్చర్ తదితర అంశాలపై విధివిధానాలను రూపొందించాలని ఆమె విద్యాశాఖ కార్యదర్శిని ఆదేశించారు. తెలంగాణ విద్యా సంక్షేమ మౌలిక సదుపాయాల సంస్థ ఇంజినీరింగ్ విభాగాన్ని బలోపేతం చేసేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ భవన్ నిర్మాణం, ప్రాంతీయ రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ స్థితిగతులపై చర్చించారు.రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాస్ రాజు, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదరర్శి క్రిస్టినా జోంగ్తు, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# మధ్య తరగతి ప్రజల కోసం 'ఆప్' ఏడు సూత్రాల 'మేనిఫెస్టో'

**- ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్**

**న్యూఢిల్లీ జనవరి 22 :** ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ దేశంలోని మధ్య తరగతి ప్రజల కోసం ఏడు సూత్రాల 'మేనిఫెస్టో'ను బుధవారం ప్రకటించారు. వారిని వరుస ప్రభుత్వాలు అలక్ష్యం చేశాయని, వారు 'పన్ను ఉగ్రవాదం' బాధితులు అని ఆయన ఆరోపించారు. మధ్య తరగతి భారతీయ ఆర్థిక వ్యవస్థకు అసలైన 'సూపర్ పవర్' అని, కానీ వారు సుదీర్ఘ కాలంగా అలక్ష్యానికి గురయ్యారని, వారిని పన్ను వసూలు కోసం దోపిడి చేశారని కేజ్రీవాల్ ఒక వీడియో సందేశంలో పేర్కొన్నారు. మధ్య తరగతివారం ఆందోళనలను పరిహరించడం లక్ష్యంగా ఏడు సూత్రాల ప్రణాళికను కేజ్రీవాల్ ప్రకటించారు. విద్యా బడ్జెట్‌ను ప్రస్తుత రెండు శాతం నుంచి పది శాతానికి పెంచడం, ప్రైవేట్ పాఠశాలల ఫీజులకు గరిష్ఠ పరిమితి విధించడం ఆ డిమాండ్లలో ఉన్నాయి. నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులో ఉండేందుకు ఉన్నత విద్య కోసం సబ్సిడీలను, ఉపకార వేతనాలను కూడా ఆయన ప్రతిపాదించారు.ఆరోగ్య సేవల వ్యయం పెంచవలసిన అవసరం ఉందని ఆప్ చీఫ్ స్పష్టం చేస్తూ, ఆరోగ్య బీమా ప్రీమియంలపై పన్నులు తొలగించడంతో పాటు జిడిపిలో పది శాతం పెరుగుదలను సూచించారు. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ. 7 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచాలని కూడా కేజ్రీవాల్ పిలుపు ఇచ్చారు. అవి మధ్య తరగతిపై భారీగా ఆర్థిక భారం మోపుతున్నాయని ఆయన తెలిపారు. నిత్యావసర వస్తువులపై జిఎస్‌టిని తొలగించాలన్నది ఆప్ మరొక డిమాండ్. ఆ జిఎస్‌టి మధ్య తరగతి కుటుంబాలకు నష్టం కలిగిస్తోందని ఆయన అన్నారు. ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వృద్ధులకు ఉచిత ఆరోగ్య సేవలు సహా పటిష్ఠమైన రిటైర్‌మెంట్ ప్లాన్లు మరిన్ని ఉండాలని కూడా ఆయన సూచించారు.ఇటీవలి సంవత్సరాల్లో నిలిపివేసిన వృద్ధులకు రైలు చార్జీల్లో 50 శాతం రాయితీని పునరుద్ధరించాలని కూడా కేజ్రీవాల్ కేంద్ర ప్రభుత్వానికి విజప్తి చేశారు. స్వాతంత్ర్యం నాటి నుంచి మధ్య తరగతిని 'బానిస మనస్తత్వం' స్థాయికి కుదించినందుకు రాజకీయ పార్టీలను ఆయన విమర్శించారు. ఆప్ ఎంపిలు రానున్న పార్లమెంట్ సమావేశాల్లో మధ్య తరగతి వారి వాణిని వినిపించగలరని కేజ్రీవాల్ తెలియజేశారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికలకు కొన్ని వారాల ముందు కేజ్రీవాల్ ఈ ప్రకటన చేశారు. ఎన్నికలు ఫిబ్రవరి 5న జరగనుండగా ఫలితాలు 8న వెలువడుతాయి. 2020లో 70 అసెంబ్లీ సీట్లకు 62 కైవసం చేసుకున్న ఆప్ వరుసగా మూడవ విడత అధికారాన్ని ఆశిస్తోంది.



# పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి తప్పుకున్న అమెరికా

**వాషింగ్టన్:** పారిస్ ఒప్పందం నుంచి అమెరికా మళ్లీ వైదొలగింది. అమెరికా 47వ అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే అంటే సోమవారం రాత్రి ఇందుకు సంబంధించిన ఫైలుపై సంతకం చేశారు. పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి అమెరికా ఇలా బయటకు రావడం ఇది రెండోసారి. ప్రమాణ స్వీకార సందర్భంగా ట్రంప్ చేసిన ప్రసంగంలో స్వచ్ఛ ఇంధనం చాలా ఖరీదుతో కూడుకున్నది, పనికిమాలినదని అన్నారు, తన ప్రభుత్వం శిలాజ ఇంధనాలను తవ్వి తీసి, ఉపయోగించేందుకు రెట్టించిన పట్టుదలతో కృషి చేస్తుందని చెప్పారు. అంతే కాదు ఎనర్జీ ఎమర్జెన్సీని తాను డిక్లేర్ చేస్తానన్నారు. 'మేము డ్రిల్ చేస్తాం బేబీ డ్రిల్ చేస్తాం' అంటూ ట్రంప్ నినదించారు. 'ఈ భూ మండలంపై ఏ మ్యానుఫ్యాక్చరింగ్ దేశానికి లేనంత చమురు సంపద మనం కలిగి ఉన్నాం. వాటిని మనం ఉపయోగించుకుందాం' అని కూడా చెప్పారు. మానవాళికి పెను ముప్పుగా పరిణమిస్తున్న భూగోళం వేడెక్కడం సంబంధిత సంక్షోభాలను ఎదుర్కొనేందుకు అంతర్జాతీయ సమాజం 2015 డిసెంబరులో పారిస్‌లో ఒక ఒప్పందానికి వచ్చింది. అనేక తర్జన భర్జనల అనంతరం 2016 సెప్టెంబరులో అమెరికా ఈ ఒప్పందంలో చేరింది. ప్రపంచంలో అత్యధిక స్థాయిలో హరిత వాయువులను విడుదలజేసే అతిపెద్ద కాలుష్యకారి అమెరికా. ట్రంప్ మొదటిసారి అధికారంలోకి రాగానే పారిస్ ఒప్పందానికి చెల్లు చీటీ ఇచ్చారు. 2021లో అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన జో బైడెన్ పారిస్ ఒప్పందంలో అమెరికా తిరిగి చేరేందుకు ఉద్దేశించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై తొలి సంతనకం చేశారు. ట్రంప్ రెండో సారి శ్వేత సౌధంలోకి అడుగిడిన వెంటనే చేసిన పారిస్ ఒప్పందం నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించడం ద్వారా ప్రజల ప్రయోజనాల కన్నా కార్పొరేట్ ప్రయోజనాలే తనకు ముఖ్యమని చాటుకున్నారు.

# అధ్యక్ష భవనంపై దాడికి పాల్పడిన నిందితులకు క్షమాభిక్ష

పోలీసులపై దాడికి పాల్పడిన వారితో సహా జనవరి 6న అధ్యక్ష భవనంపై దాడికి పాల్పడిన నిందితులకు అధ్యక్షుడు ట్రంప్ క్షమాభిక్ష జారీ చేశారు. 47వ అధ్యక్షునిగా ట్రంప్ వైట్‌హౌస్‌కి తిరిగి వచ్చిన తర్వాత సోమవారం తన మొదటి అధికారిక చర్యగా ఈ ఉత్తర్వులను విడుదల చేశారు. సుమారు 1500 మందికి క్షమాభిక్ష జారీ చేయడంతో పాటు మరో 14 మందికి శిక్షను తగ్గించారు. ట్రంప్ చర్య పోలీసులపై హింసాత్మక దాడులకు పాల్పడిన వ్యక్తులను జైలు నుండి విడుదల చేయడానికి మార్గాన్ని సుగమం చేసింది. 2020 ఎన్నికల్లో ఓటమి పాలవడంతో ట్రంప్ మద్దతుదారులు పోలీసులను గాయపర్చడంతో పాటు అమెరికా అధ్యక్ష భవనంపై దాడికి యత్నించిన సంగతి తెలిసిందే. వీళ్లు బందీలు అని వైట్‌హౌస్‌లోని తన వ్యక్తిగత కార్యాలయంలో పేపర్స్‌పై సంతకం చేస్తూ ట్రంప్ పేర్కొన్నారు. త్వరలోనే పలువురికి విముక్తి లభిస్తుందని అన్నారు. 2020 జనవరి 6 నాటి దాడి చరిత్రను తిరగరాసేలా ట్రంప్ చేసిన సంవత్సరాల తరబడి ప్రచారానికి ఈ క్షమాపణలు పరాకాష్ట. ఈ దాడిలో 100 మందికి పైగా పోలీసు అధికారులు గాయపడ్డారు. రాడ్లు, బ్యాట్‌లు, పెప్పర్ స్ప్రేతో ట్రంప్ మద్దతుదారులు భద్రతా బలగాలను చుట్టుముట్టాయి. క్షమాభిక్ష ఊహించినదే అయినప్పటికీ.. ఉత్తర్వులు జారీ చేసిన వేగం, పరిధి దేశ చరిత్రలో చీకటి రోజులలో ఒకటిగా వర్ణించిన అధ్యక్ష భవనంపై దాడి నిందితులను జవాబుదారీగా ఉంచేందుకు న్యాయశాఖచేసిన ప్రయత్నాన్ని ట్రంప్ చర్య నాశనం చేసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు హెచ్ ఓ) నుంచి కూడా అమెరికా తప్పుకుంటుందని అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన మొదటి రోజునే ట్రంప్ ప్రకటించారు. వచ్చే 12 మాసాల్లో ఈ ఐరాస గ్లోబల్ పబ్లిక్ హెల్త్ ఏజెన్సీ నుంచి బయటకు వచ్చేందుకు వీలుగా ఎగ్జిక్యుట్యబిట్ ఆర్డర్‌ను జారీ చేసే యత్నాలు మొదలయ్యాయి.చేసిన వేగం, పరిధి దేశ చరిత్రలో చీకటి రోజులలో ఒకటిగా వర్ణించిన అధ్యక్ష భవనంపై దాడి నిందితులను జవాబుదారీగా ఉంచేందుకు న్యాయశాఖచేసిన ప్రయత్నాన్ని ట్రంప్ చర్య నాశనం చేసింది.




# బ్రిటన్‌లోని 10 శాతం సంపన్నుల వద్ద భారత సంపద

బ్రిటీష్ వాళ్లు ఈస్ట్ ఇండియా కంపెనీ ద్వారా మన భారతదేశం నుంచి భారీగానే బంగారాన్ని, డబ్బును దొంగిలించి తీసుకుపోయారు. ఖనిజ వనరులనూ అక్రమంగా తరలించుకున్నారు. యునైటెడ్ కింగ్‌డమ్(యూకే)ను సంపన్న దేశంగా మార్చుకున్నారు. 1765 సంవత్సరం నుంచి 1900 సంవత్సరం మధ్య కాలంలో భారత్ నుంచి తెల్లదొరలు 64.82 ట్రిలియన్ డాలర్లను దోచుకున్నారు. 1 ట్రిలియన్ డాలర్లు అంటే 86 లక్షల కోట్ల రూపాయలు. ఈ లెక్కన వాళ్లు ఎంత భారీ భారత సంపదను యూకేకు తరలించుకున్నారో మనం అర్థం చేసుకోవచ్చు. యూకేలో ఉన్న అత్యంత సంపన్న కుటుంబాల్లో 10 శాతం కుటుంబాల వద్ద భారత్ నుంచి తరలించుకున్న 33.8 ట్రిలియన్ డాలర్ల సంపద ఉందని పేర్కొంటూ ఆక్స్ ఫామ్ సంస్థ ఒక సంచలన నివేదికను విడుదల చేసింది. ఈ సంపదతో 50 పౌండ్ల బ్రిటీష్ నోటును కార్పెట్ అంత అతిభారీ సైజులో తయారు చేయించి లండన్ ఉపరితలంపై నాలుగుసార్లు కప్పేయొచ్చట. డచ్ దేశం వాళ్లు కూడా భారత్ నుంచి బాగానే సంపదను దోచుకున్నారు. కట్ చేస్తే.. ప్రస్తుతం లండన్‌లో భారత సంతతి వారి హవా వీస్తోంది. అక్కడ రియల్ ఎస్టేట్ చేస్తున్న వారిలో భారతి సంతతి వారే టాప్ ప్లేసుల్లో ఉన్నారు. భారతీయుల తర్వాతి స్థానాల్లో బ్రిటన్ పౌరులు, పాకిస్తానీలు ఉన్నారు. ఈమేరకు వివరాలతో బారెట్ లండన్ సంస్థ ఒక నివేదిక విడుదల చేసింది. దీనిపై సోషల్ మీడియాలో నెటిజన్లు చర్చించుకుంటూ బ్రిటీష్ వారు దోచుకున్న భారత సంపదను, భారతీయులు రికవరీ చేస్తున్నారని కామెంట్లు పెడుతున్నారు. బ్రిటన్‌లో ఉన్న భారతీయులు మాత్రం ఈ వాదనతో ఏకీభవించడం లేదు. తాము బాధ్యతాయుతమైన బ్రిటన్ పౌరులుగా కష్టపడి వ్యాపారాలు, ఉద్యోగాలు చేస్తున్నామని అంటున్నారు. అక్రమ సంపాదనకు తాము దూరంగా ఉంటామని తేల్చి చెబుతున్నారు.

# మధుర వివాదంపై స్టే పొడిగింపు

**న్యూఢిల్లీ:** మధురలోని షాహీ ఈద్గా మసీదు కాంప్లెక్స్‌పై కోర్టు పర్యవేక్షణలో సర్వేపై విధించిన స్టేను సుప్రీంకోర్టు బుధవారం పొడిగించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కె.వి. విశ్వనాథన్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం సర్వేను పొడిగిస్తున్నట్లు ఆదేశించింది. కోర్టు పర్యవేక్షణలో సర్వేకు వ్యతిరేకంగా షాహీ ఈద్గా మసీదు కమిటీ వేసిన పిటిషన్‌పై విచారణను ఏప్రిల్ మొదటి వారానికి వాయిదా వేస్తున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం మూడు అంశాలు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని, ఒకటి.. హిందూ న్యాయవాదులు దాఖలు చేసిన వ్యాజ్యాల క్రోడీకరణకు వ్యతిరేకంగా, రెండు, ప్రార్థనా స్థలాల (ప్రత్యేక నిబంధనలు) చట్టం -1991ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్ అని, వాటన్నింటిపై ఏప్రిల్ మొదటి వారం నుండి విచారణ ప్రారంభిస్తామని సిజెఐ తెలిపారు. మధురలోని కృష్ణ జన్మభూమి ఆలయానికి ఆనుకుని ఉన్న షాహి ఈద్గా మసీదు సముదాయాన్ని కోర్టు పర్యవేక్షణలో సర్వే చేయాలంటూ 2023 డిసెంబర్ 14న అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై గతేడాది జనవరి 16న సుప్రీంకోర్టు మొదటిసారి స్టే విధించిన సంగతి తెలిసిందే.



# పార్లమెంటులో ఎన్‌ఆర్‌ఐలకు రిజర్వేషన్

**న్యూఢిల్లీ :** పార్లమెంట్‌లో ఎన్‌ఆర్‌ఐలకు ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్ మరోసారి వ్యక్తమయింది. మంగళవారం జరిగిన విదేశీ వ్యవహారాల పార్లమెంటరీ కమిటీ సమావేశంలో కొందరు సభ్యులు ఈ డిమాండ్ లేవనెత్తారు. ఇటీవల కాలంలో ఎన్‌ఆర్‌ఐల సంఖ్య గణనీయంగా పెరిగిందని, ప్రవాసీయుల సమస్యలు పెరిగాయని సభ్యులు పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ నేతృత్వంలోని స్టాండింగ్ కమిటీ ప్రవాస భారతీయులకు సంబంధించిన పలు అంశాలపై చర్చించింది. కాంగ్రెస్ ఎంపి దీపేందర్ సింగ్ హుడా మాట్లాడుతూ, విదేశాల్లో ఉంటున్న తన పౌరులకు పార్లమెంటులో ఇటలీ రిజర్వేషన్లు కల్పించిందని, అలాగే భారత్‌లోనూ కల్పించాలని కోరారు. ప్రవాస భారతీయుల సమస్యలను మెరుగైన రీతిలో పరిష్కరించడానికి పార్లమెంట్‌లో ఎన్‌ఆర్‌ఐలకు ప్రాతినిధ్యం ఉండాలని చెప్పారు. పార్లమెంటరీ కమిటీ సమావేశం అనంతరం శశిథరూర్ మీడియాతో మాట్లాడుతూ, ఈ సమావేశంలో పాల్గొన్న సంస్థలు కొన్ని విలువైన ప్రతిపాదనలు చేశాయన్నారు. దేశీయ, విదేశీ అవసరాలను తీర్చగలిగే నైపుణ్యాన్ని భారత సంస్థలు కలిగి ఉన్నాయని చెప్పారు. నైపుణ్యం కలిగిన కార్మికుల ఇమ్మిగ్రేషన్‌ను క్రమబద్ధీకరించడానికి, చట్టవిరుద్ధంగా విదేశీ వలసలను అడ్డుకోవడానికి, ఇతర అవాంఛనీయ కార్యకలాపాలను అరికట్టడానికి పార్లమెంట్‌లో ఎన్‌ఆర్‌ఐలకు ప్రాతినిధ్యం ఉండాలని ఓ ఎంపీ వాదించినట్లు తెలిసింది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులతో పాటు కేరళ నుంచి నార్కా రూట్స్, పంజాబ్ ప్రభుత్వానికి చెందిన ఎన్‌ఆర్‌ఐల వ్యవహారాల విభాగం, పీపుల్ ఆఫ్ ఇండియన్ ఆరిజన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండిస్ట్రీ (పిఐఒసిసిఐ), సెంటర్ ఫర్ డిస్పోరా స్టడీస్, గుజరాత్ నుంచి సెంట్రల్ యూనివర్శిటీ ఆఫ్ గుజరాత్ ప్రతినిధులు పాల్గొన్నారు. వలసలు, ప్రవాస భారతీయుల సమస్యలపై దృష్టి సారించేందుకు ఉద్దేశించిన బిల్లు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ గతంలో జరిగిన సమావేశంలో ప్యానెల్‌కు తెలియచేసింది.

# 90 మంది పాలస్తీనా ఖైదీలను రిలీజ్ చేసిన ఇజ్రాయెల్

ఇజ్రాయెల్ తో కాల్పుల విరమణ ఒప్పందం ఎట్టకేలకు అమలులోకి వచ్చింది. ఈ ఒప్పందంలో భాగంగా 90 మంది పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయెల్ విడుదల చేసింది. హమాస్ విడుదల చేసిన బందీల్లో రోమి గోనెన్ (24), ఎమిలీ దమారీ (28), డోరాన్ స్టెయిన్ బ్రేచర్ (31) ఉన్నారు. మొదటి దశలో 90మంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది. వీరిలో మహిళలు, మైనర్లు కూడా ఉన్నారు. వారందరిని రాళ్లు విసరడం, హత్యాయత్నం వంటి నేరాలకు పాల్పడినందుకు ఇజ్రాయెల్ అరెస్టు చేసింది. బందీలు స్వదేశానికి చేరుకున్న సందర్భంగా టెల్ అవీవ్‌లో వేలాది మంది ప్రజలు గుమికూడారు. వీక్షణ కోసం రోడ్లపై పెద్ద పెద్ద స్క్రీన్లు ఏర్పాటు చేశారు. మరోవైపు గాజాలో ప్రజలు ర్యాలీలు నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. ప్రజలు స్వస్థలాలకు వెళ్లడం మొదలైంది. మొదటి దశలో కాల్పుల విరమణ 42 రోజులు కొనసాగనుంది. జనావాస ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ దళాలు వైదొలగడం ప్రారంభిస్తాయి. గాజాలోకి ఆహారం, నీరు, ఇతర మౌలిక సదుపాయాలు అందించేందుకు అనుమతి ఇస్తుంది. మిగిలిన బందీలను రెండో దశలో హమాస్ విడుదల చేయనుంది. ఈ దశలో 33 మంది బందీలు, దాదాపు 2వేల మంది పాలస్తీనా ఖైదీలు దశల వారిగా విడుదలవుతారని భావిస్తున్నారు. రెండో దశలో మిగిలిన బందీలను హమాస్ విడుదల చేస్తుంది. అయితే, రెండో దశ సమయానికి ఇజ్రాయెల్, హమాస్ మధ్య మళ్లీ యుద్ధవాతావరణం నెలకుంటుందా అనే ఆందోళనసైతం వ్యక్తమవుతుంది. హమాస్ ఈ ఒప్పందాన్ని మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలని కోరుకుంటుంది. కాగా, 2023 అక్టోబర్ 7న హమాస్ ఇజ్రాయెల్‌పై మెరుపుదాడి చేసిన తర్వాత పరిస్థితులు తీవ్రతరమయ్యాయి. ఈ దాడుల్లో 1,200 మంది ఇజ్రాయెల్ పౌరులు మరణించారు. 250 మందిని హమాస్ బందీలుగా తీసుకుంది. ఇక ఇజ్రాయెల్ గాజాపై దాడులు చేపట్టగా 46,000 మందికిపైగా పాలస్తీనీయులు ప్రాణాలు కోల్పోయారు. పదిహేను నెలలుగా కొనసాగుతున్న ఈ యుద్ధానికి కాల్పుల విరమణ ఒప్పందంతో తెరపడినా దీర్ఘకాలం శాంతి నెలకొంటుందా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



# తైవాన్‌లో భూకంపం..భయంతో రోడ్లపైకి జనం

ఇవాళ తెల్లవారుజామున తైవాన్‌లో భారీ భూకంపం వచ్చింది. తైవాన్ దక్షిణ ప్రాంతంలో దాదాపు 6.4 తీవ్రతతో భూకంపం చోటుచేసుకుంది. భూకంపం వల్ల చోటుచేసుకున్న వివిధ ఘటనల్లో 27 మందికి గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రులకు తరలించారు. భూప్రకంపనల తీవ్రత ఎక్కువగా ఉండటంతో కొన్ని ఇళ్లలో సీలింగ్ ఫ్యాన్లు వంకర పోయాయి. తైవాన్ రాజధాని తైపీలో కూడా భూప్రకంపలు వచ్చాయి. ఈవిషయాన్ని స్థానికులు మీడియాకు తెలిపారు. నాన్ క్సీ జిల్లాలో ఓ ఇళ్లు కూలిపోయింది. దాని కింద ఇరుక్కును ముగ్గురిని అధికార వర్గాలు రెస్క్యూ టీమ్‌ల సాయంతో రక్షించాయి. ఈ జిల్లాలోని చాలా ఇళ్ల సీలింగ్‌లకు పగుళ్లు వచ్చాయి.పలుచోట్ల ప్రధాన రహదారులు, వంతెనలు కూలిపోయాయి. ఈ భూకంప కేంద్రాన్ని యుజింగ్ పట్టణం నుంచి 12 కిలోమీటర్లు ఉత్తరంగా, 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు గుర్తించారు. భూప్రకంపనలను ఫీల్ కాగానే ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు ఇళ్ల నుంచి బయటికి పరుగులు తీశారు. తెల్లవారుజామున కొన్ని గంటల పాటు రోడ్లపైనే గడిపారు. 2024 సంవత్సరం ఏప్రిల్‌లో తైవాన్ పర్వత తూర్పు తీరంలోని హువాలియన్ ప్రాంతంలో 7.4 తీవ్రతతో భారీ భూకంపం వచ్చింది. అప్పట్లో దాదాపు 13 మంది చనిపోగా, 1,000 మందికి పైగా గాయాలపాలయ్యారు. తాజా భూకంపం నేపథ్యంలో తైవాన్ ప్రజలు మరోసారి అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని కాలం వెళ్లదీస్తున్నారు.




# పొగమంచుతో పలు రైళ్లు, విమానాలు ఆలస్యం

**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా ప్రజలను చలిగాలులు వణికిస్తున్నాయి. ముఖ్యంగా దేశరాజధాని ఢిల్లీ సహా ఉత్తర భారతంలో చలి అధికమైంది. బుధవారం ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రత 9.3 డిగ్రీలుగా నమోదైంది. ఈ సీజన్‌లో సాధారణం కంటే 1.8 శాతం ఎక్కువగా ఉన్నట్లు భారత వాతావరణ కేంద్రం (ఐఎండి) తెలిపింది. పొగమంచు కారణంగా రాజధానిలోని పలు విమానాలు, రైళ్ల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో పలు విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఢిల్లీ నుండి బయలుదేరే తొమ్మిది రైళ్లు ఆలస్యంగా బయలుదేరినట్లు రైల్వే అధికారులు తెలిపారు. నగరంలో ఉరుములతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని ఐఎండి తెలిపింది. ఉదయం 8.30 గంటలకు తేమస్థాయి 98శాతంగా నమోదైంది. ఉదయం 9.00 గంటలకు వాయు నాణ్యత ప్రమాణం 262గా 'పేలవమైన కేటగిరీ'గా ఉన్నట్లు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (సిపిసిబి) పేర్కొంది. గరిష్ట ఉష్ణోగ్రత 24 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది.

# ఎఐ సమ్మిట్ పై భారత్-ఫ్రాన్స్ చర్చలు

**న్యూఢిల్లీ :** భారతదేశం-ఫ్రాన్స్ "అధునాతన సాంకేతిక రంగాలలో" సహకారాన్ని పెంపొందించుకోవడానికి అంగీకరించాయి. ఈ మేరకు సీనియర్ అధికారులు పారిస్‌లో విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు జరిపారు. వచ్చే నెలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటనకు ముందు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పౌర అణు సహకార సమస్యలపై చర్చించారు. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ నేతృత్వంలో ఫ్రాన్స్‌కు కొత్తగా నియమితులైన భారత రాయబారి సంజీవ్ సింగ్లాతో సహా ఒక ప్రతినిధి బృందం, యూరప్ మరియు విదేశాంగ వ్యవహారాల కోసం ఫ్రెంచ్ సెక్రటరీ జనరల్ అన్నే-మేరీ డెస్కోట్స్, ఫ్రెంచ్ విదేశాంగ మంత్రి జీన్-నోయెల్ బారోట్‌లను కలిసింది. ఫిబ్రవరి 10, 11 తేదీలలో కృత్రిమ మేధస్సుపై జరిగే శిఖరాగ్ర సమావేశానికి మోడీ పారిస్‌కు వెళతారు. ఈ పర్యటనలో ప్రధానమంత్రి కార్యక్రమం, ద్వైపాక్షిక ఎజెండాపై కూడా అధికారులు చర్చించారు. గత వారం, భారతదేశం ఈ శిఖరాగ్ర సమావేశానికి "సహ-అధ్యక్షత" వహిస్తుందని ఒక ఫ్రెంచ్ మంత్రి ప్రకటించారు. మిస్రీ, డెస్కోట్స్ పౌర అణుశక్తిపై భారతదేశం-ఫ్రాన్స్ ప్రత్యేక టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఇది గత జనవరిలో మాక్రాన్ భారత పర్యటన సందర్భంగా నిర్ణయించబడింది. ఒక సంవత్సరం క్రితం విడుదల చేసిన ఉమ్మడి ప్రకటనలో రెండు వైపులా "మూడు నెలల్లో" స్పెషల్ టాస్క్ ఫోర్స్‌ను సమావేశపరచాలని అంగీకరించాయి.



# వార్డు సభలలో కిక్కిరిసిన జనాలు

## - 37 వార్డు లో జోరుగా కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జనవరి 22 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కొత్త రే కొత్త రేషన్ కార్డు ల కై దరఖాస్తు స్వీకరణ, రేషన్ కార్డులో కొత్త పేర్లు చేర్చుకొనుటకు, ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ కేటాయింపుకై శాఖ సూచనల మేరకు పలువురు 37 వార్డు ప్రజలు వంజరి సంఘం భవనంలో ఏర్పాటు చేయబడిన సభ లో రేషన్ కార్డులకు,ఇల్లు లేని వారు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని దరఖాస్తు చేసుకున్నారు. ఈ సభలో జగిత్యాల మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది స్వప్న, సౌజన్య, రిసోర్స్ పర్సన్ హరిత, వార్డు పెద్దలు, ప్రముఖులు వివిధ పార్టీల నాయకులు ఆడెపు సత్యం , గుండారపు సాయి,అనీల్ , సతీష్,బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది కింద స్వీకరించిన ప్రజాపాలన దరఖాస్తులు ఏమయ్యాయి..?

## - కుల గణ సర్వే తో సేకరించిన డేటా ఏమైంది

## - కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసిన వారికే పథకాలన్నప్పుడు ఈ నాటకాలు దేనికి

## - ప్రజాపాలన గ్రామసభ దరఖాస్తుల స్వీకరణ కేవలం లోకల్ ఎలక్షన్స్ స్టంట్ మాత్రమే

## - కాంగ్రెస్ ఏడాది గా దరఖాస్తులను స్వీకరిస్తూ టైంపాస్ పాలన చేస్తుంది

## - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర

**కరీంనగర్ (మన వెలుగు) జనవరి 22 :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజా పాలన పేరిట స్వీకరించిన దరఖాస్తులు ఏమయ్యాయని..? ఇటీవల కుల గణన సర్వే పేరిట స్వీకరించిన డేటా ఏమైందని..? ఏడాదికాలంగా ఎన్ని ప్రజాపాలన అప్లికేషన్లు పరిష్కరించారో చెప్పకుండా మళ్లీ ప్రజా పాలన దరఖాస్తుల పేరిట గ్రామ సభలు నిర్వహించి ఏం చేస్తారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర ప్రశ్నించారు. బుధవారం కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలంగా వివిధ పథకాలకు దరఖాస్తులు స్వీకరించడం, అర్హులను , లబ్ధిదారులను సంబంధిత కార్యాలయాల చుట్టూ తిప్పిస్తూ జనాలతో ఆటలాడుకుంటుందని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొత్తలో ప్రజాపాలన పేరిట దరఖాస్తులను స్వీకరించి వాటిలో ఏ ఒక్కరి అప్లికేషన్ అయిన పరిష్కరించకుండా అటకెక్కించిందన్నారు. మళ్లీ కుల గణన సర్వే పేరిట కుటుంబ పూర్తి డేటాను సేకరించి , ఇందులో కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసిన వారికి రేషన్ కార్డులను ఇచ్చిందని ఆయన ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ సర్కార్ రైతు రుణమాఫీ కొందరికే చేసి , రుణమాఫీ కాని రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో తిరిగేలా చేసిందని, సంబంధిత వివరాలతో అప్లికేషన్ లు తీసుకొని నేటికీ అనేకమంది రైతులకు రుణమాఫీ చేయకుండాగోసపెడుతుందన్నారు. దరఖాస్తులు , ప్రజల డేటాను స్వీకరించి కాంగ్రెస్ ఏడాది కాలంలో సాధించిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలే బాహాటంగా ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు, శ్రేయోభిలాషులకే పథకాలు ఇస్తామని బహిరంగంగా ప్రకటనలు చేస్తున్నప్పుడు దరఖాస్తుల స్వీకరణ ఎందుకని ఆయన ప్రశ్నించారు. అసలైన అర్హులకు, లబ్ధిదారులకు న్యాయం చేయకుండా వాళ్లను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడం సమంజసం కాదన్నారు. ప్రస్తుతం ప్రజా పాలన పేరిట ఏర్పాటుచేసిన గ్రామసభల్లో గతంలో ఎంతమంది వివిధ పథకాల కోసం ప్రజాపాలన దరఖాస్తులు పెట్టుకున్నారో వారి పేర్లను కూడా గ్రామ వార్డు సభల్లో అధికారులు చదవాలన్నారు. మళ్లీ ప్రజాపాలన కొత్త దరఖాస్తులు ఎందుకో కూడా చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారులు వీటికి సమాధానం చెప్పకుండా కేవలం దరఖాస్తులు స్వీకరించే ప్రయత్నం చేస్తుందని, ఇది కేవలం రాబోయే లోకల్ ఎలక్షన్ ను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న నయా డ్రామా మాత్రమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంగా ప్రజల సమస్యలను పరిష్కరించకుండా దరఖాస్తుల స్వీకరంతో టైంపాస్ పాలన కొనసాగిస్తుందని ఆయన ఈ సందర్భంగా తీవ్రంగా విమర్శించారు.




# గద్వాల జిల్లాలో మమ్మురంగ సాగుతున్న ఆపరేషన్ స్మైల్ బృందం

## - బడి మానేసిన 20 మంది చిన్నారులను తిరిగి బడికి వెళ్ళేటట్లు చేసిన ఆపరేషన్ స్మైల్ బృందం

**జోగులాంబ గద్వాల జిల్లా (మన వెలుగు) జనవరి 22 :** జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఆదేశాల మేరకు గద్వాల జిల్లాలో మమ్మురంగ ఆపరేషన్ స్మైల్ బృందం తనిఖీలు కొనసాగుతున్నాయి.బడి మానేసిన 20మంది చిన్నారులను డోర్ టు డోర్ కౌన్సిలింగ్ చేసి తిరిగి బడి కి వెళ్ళేటట్లు ఆపరేషన్ స్మైల్ బృందం చేశారు.షాప్స్, హోటల్స్, ఇతర ప్రదేశాల్లో బాలకార్మికులు ఉన్న చిన్నారులను గుర్తించడంతో పాటు డ్రాప్ ఔట్ అయిన వారిని గుర్తించి, వారి తల్లిదండ్రులకు డోర్ టు డోర్ కౌన్సిలింగ్ చెయ్యాలని సూచించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లా లెబర్ అధికారి వేణుగోపాల్, ఇంచార్జి ఎస్సై కేశవరావు ఆద్వర్యంలో చైల్డ్ లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బంది మల్దకల్ మండలము లోని బిజ్వారం గ్రామంలో 10 వ తరగతి డ్రాప్ అయిన 21 మంది చిన్నారులను గుర్తించి గ్రామం లోని వారి ఇండ్లకు వెళ్లి మూడు రోజుల పాటు డోర్ టు డోర్ కౌన్సిలింగ్ చెయ్యగా వారి తల్లిదండ్రులు బడి మానేసిన 2%వా% మంది చిన్నారులను ఈ రోజు స్కూలు లో రి-జాయినింగ్ చేయించడం జరిగింది. ఈ సంధర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....బాల్యం ఎంతో విలువైనదనీ ,ఈ వయసులో పిల్లలని చదువుకోనివ్వాలని ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు మెరుగైన విద్య అందిస్తున్నారని ప్రజలు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారిని బడిలో చేర్పించాలని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే వెంటనే డయల్100 కాల్ చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వగలరని జిల్లా ఎస్పీ సూచించారు.




# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## - నగరంలోని 54 మరియు 60 డివిజన్ల వార్డు సభల్లో పాల్గొన్న సుడా చైర్మన్

## - బిఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్లు ఒక్క ఇల్లు ఇవ్వలే,ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలే

## - రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది

## - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ (మన వెలుగు) జనవరి 22 :** నగరంలోని 54 మరియు 60 డివిజన్లలో ప్రజా పాలన డివిజన్ సభల్లో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. సభల్లో స్వయంగా సుడా చైర్మన్ లబ్ది దారుల నుండి దరఖాస్తులు తీసుకొని వారి యొక్క అనుమానాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులందరికి ఇందిరమ్మ ఇండ్లు మరియు రేషన్ కార్డులు ఇవ్వటమే లక్ష్యంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అధికారులు ప్రకటించిన లిస్టులో పేరు లేకపోతే రానట్టు కాదని మళ్లీ ఇప్పుడు దరఖాస్తు చేసుకున్న గాని వార్డు అధికారికి గాని మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాగాని మళ్లీ పరిశీలించి అర్హులందరికీ ఇవ్వడం జరుగుతుందని నరేందర్ రెడ్డి అన్నారు. పదేళ్లలో ఒక్క ఇల్లు ఇవ్వకుండా ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా ఏముఖం పెట్టుకొని పని చేసే ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ నాయకులు విమర్శిస్తున్నారని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఈ ప్రభుత్వం ఆదుకుంటుందని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమాలలో టిపిఎస్ తేజస్విని,వార్డు అధికారులు మోసిన్,శ్రీనివాస్,ఎండి తాజ్, కార్పొరేటర్లు ఇఫ్రాన్ తహర్,వాల రమణారావు, కలిమొద్దిన్, పెద్దిగారి తిరుపతి,అహ్మద్అలీ,రాజ్ కుమార్,ఆరిఫ్,కొట్టె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ సైకిళ్లు, కుట్టు మిషన్ల పంపిణీ

# చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్

**కరీంనగర్ (మన వెలుగు) జనవరి 22 :** కరీంనగర్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఇందుర్తి పాఠశాలలోని పేద విద్యార్థులకు సైకిళ్లను, పలువురు మహిళలకు కుట్టు మిషన్ లను బుధవారం రోజున కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ముఖ్యంగా పేద విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని ఉద్దేశంతో, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులను గుర్తించి కరీంనగర్ క్లబ్ ఆధ్వర్యంలో ఐదుగురు విద్యార్థినీలకు సైకిళ్లను, అలాగే పదిమంది నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందని రోటరీ క్లబ్ అధ్యక్షులు గోరిట్యాల వెంకట కిషన్ ఈ సందర్భంగా తెలిపారు. ఇలాగే మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పాక పవన కృష్ణ, మాజీ గవర్నర్ డీకే ఆనంద్ , రాజిరెడ్డి ,చిట్టి రామారావు మాజీ కార్పొరేటర్, జి ఆనంద్ కుమార్, పి .తిరుపతి ,ఆలిఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఇందుర్తి పాఠశాల విద్యార్థుల కోసం అడిగిన వెంటనే సైకిళ్లను అందించిన రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులకు పాఠశాల ఉపాధ్యాయులు బి. ఓదెల్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.



# స్వీయ రక్షణతో పాటు కుటుంబం క్షేమం కోసం

# ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించాలి

## - రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత,ట్రాఫిక్ నియమాలు పాటించాలి

## - జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు

**జోగులాంబ గద్వాల జిల్లా (మన వెలుగు) జనవరి 22 :** ప్రతి ద్విచక్ర వాహనదారుడు తన స్వీయ రక్షణతో పాటు తన కుటుంబ క్షేమం కోసం హెల్మెట్ తప్పక ధరించాలని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్-రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. జాతీయ రోడ్ భద్రతా మహోత్సవాలను పురస్కరించుకొని జిల్లా ఆర్టీఏ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కృష్ణ వేణి చౌక్ వద్ద విద్యార్థులతో ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలికీ జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.నిత్య జీవితంలో తప్పకుండా ట్రాఫిక్ నియమాలు పాటిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించిన అనంతరం విద్యార్థుల ర్యాలీని జిల్లా ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. కృష్ణ వేణి చౌక్ లో ప్రారంభమైన ర్యాలీ న్యూ బస్ స్టాండ్, సుంకులమ్మ మెట్టు, ఓల్డ్ బస్ స్టాండ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వాహనదారులు చేసే చిన్న చిన్న తప్పిదాల కారణంగా జరిగే రోడ్డు ప్రమాదాల వల్ల వాహనదారులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని,ముఖ్యంగా ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం తనవంతు బాధ్యతగా గుర్తించాల్సిన అవసరం వుందని, విద్యార్థులు రోడ్డు భద్రత గురించి కుటుంబ సభ్యులకు, బంధువులకు తెలియజేయాలని , హెల్మెట్ లేకుండా బైక్ పై కుటుంబ సభ్యులు బయటకు వెళ్లకుండా చూడాలని అన్నారు. పరిమితికి మించి ఎక్కవ సంఖ్యలో ఆటోలలో వెళ్లరాదని, అతివేగం, అజాగ్రత్త తో ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని అన్నారు.ట్రాఫిక్ నియమాలను అతిక్రమించి యువత వాహనాలను నడపడం ఒక హీరోయిజంగా భవించవద్దని, అలసత్వం వలన జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా కుటుంబాలు వీధిన పడుతున్నాయని, వాహనదారుడు క్రమశిక్షణతో వాహనలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించుకోవచ్చని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని తెలిపారు. ట్రాఫిక్ ఉల్లంగించిన వారికి పడే జరిమానాలు వాహన దారులు సురక్షితంగా ప్రయాణించేందుకే అనే విషయాలను వాహన దారులు గ్రహించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల్లో అధికంగా తలకు గాయం కావడం వలన ద్వీచక్రవాహనదారులు మరణించడం జరుగుతోంది. కావున, ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ తప్పని సరిగా ధరించి వాహనం నడపాలని, విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ఇట్టి విషయాలను స్నేహితులకు, బంధువులకు తెలియజేయాలని కోరారు. జాతీయ రోడ్ భద్రతా మహోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల అంత జిల్లా పోలీస్ శాఖ, రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత,ట్రాఫిక్ నియమలపై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.అవగాహన ర్యాలీ లో భాగంగా హెల్మెట్ ధరించాలని పబ్లిక్ వాహనాలకు రోడ్డు సేఫ్టీ స్టిక్కర్స్ ను జిల్లా ఎస్పీ గారు స్వయంగా అంటించారు. ఈ ర్యాలీలో డి.ఎస్పీ మోగిలయ్య, గద్వాల్ సిఐ శ్రీను, ఆర్టీవో కృష్ణ రెడ్డి, ఎంవిఐ రాములు, ఏవో రమేష్ కుమార్, గద్వాల్ టౌన్, రూరల్ ఎస్సై లు కళ్యాణ్ కుమార్, శ్రీకాంత్, ట్రాపిక్ ఎస్సై బాల చందర్, ట్రాపిక్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్ళవద్దు

## - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి (మన వెలుగు) జనవరి 22 :** ప్రజల సొమ్ము దోచుకోనేందుకు సైబర్ నేరగాళ్ళు రోజు,రోజుకి కొత్త కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగాచేసుకోనేందుకు సైబర్ నేరగాళ్లు కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారు.మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీముల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ప్రజలకు సూచించారు.గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయి . నిత్య సరుకులు, గృహోపకరణాలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు, క్రిప్టో కరెన్సీ మొదలగు వాటి పేర్లు చెప్పి ప్రజలను ఆర్థిక మోసాలకు గురిచేసే మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. మీ క్రింద ఎక్కువ మంది ఎజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దు అని జిల్లా ఎస్పీ అన్నారు.



ఇలాంటి మల్టీలెవల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుండి డబ్బులు సేకరించి ఆర్దికంగా మోసం చేసిన విషమై పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకుని బాధితులను చైతన్య పరిచి ఫిర్యాదులు తీసుకుని జిల్లాలో రెండు కేసులు నమోదు చేశామని ఎస్పీ గుర్తుచేశారు. చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఎక్కువమంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశ చూపుతారు. ఇలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుంది అన్నారు.సైబర్ మోసగాళ్ళు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడంతో సైబర్ మోసగాళ్లు మల్టీలెవెల్ మార్కెటింగ్ పై దృష్టి సారించి గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమాయకులను ఆకర్షించి మోసగించి ఆర్థిక నష్టాన్ని కలగజేస్తారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను చాలామంది విదేశాల్లో ఉండి ఒక రాకెట్ లా నడుపుతారు భారీ లాభాలు తోపాటు లగ్జరీ కార్లు, ఫారిన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వలపన్నుతారని ఎస్పీ తెలిపారు. అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనా చెప్తే అది మోసమని గ్రహించాలి, లేదంటే ప్రజల్ని మాయలోకి దింపి డబ్బులు కొల్లగొడతారు, అత్యాశకు పోతే మోసపోవడం ఖాయం. గొలుసుకట్టు మార్కెటింగ్ లో ముందుగా చేరిన వారికి లాభాలు వస్తాయి ఆ తర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోవాల్సిందే. ఇలాంటి నెట్వర్క్ లో ఎవరు చేరొద్దు ఆయా సంస్థల నిర్వాహకులు, కంపెనీలు పెట్టే సభలు, సమావేశాలకు ఎవరు వెళ్ళవద్దు. సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రకటన పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి, అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దు. మోసపూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, వాట్సప్ నెంబర్ 8712672222 ద్వారా ఫిర్యాదు చేయండి అని ఎస్పీ తెలిపారు.వనపర్తి జిల్లాలో జరుగుతున్న సైబర్ నేరాలను జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పీ ఎన్ బి, రత్నం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బాధితులు వెంటనే పోలీస్టేషన్ లలో సైబర్ వారియర్స్ ను కలిసేలా చేసి సంబంధిత బ్యాంకు వారితో మాట్లాడి అమౌంట్ ను హోల్డింగ్ చేపించడం,గ్రామాలలో సైబర్ వారియర్స్ ద్వారా ప్రజలకు అవగాహనా కల్పించడం జరుగుతుందని ఎస్పీ అన్నారు.

# పలు గ్రామ సభలో పాల్గొన్న అధికారులు

**నిజామాబాద్ (మన వెలుగు) జనవరి 22 :** ఆర్మూర్ పట్టణంలోని 24 వ వార్డు కౌన్సిలర్ ఆకుల రాము,19 వ వార్డు కాంగ్రెస్ పట్టణ యూత్ ఆదక్షులు విజయ్ ఆధ్వర్యంలో , 20 వ వార్డు మున్సిపల్ వైస్ చైర్మన్ షైక్ మున్ను భాయ్ వార్డ్ లలో,17వ వార్డు కౌన్సిలర్ ఫయాజ్, వార్డులో మరియు 32వ వార్డు జనార్దన్ రాజు వార్డులో ప్రజా పాలనలో భగంగా వలు వార్డ్ సభలలో పాల్గొన్న ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి,ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్, ఆర్మూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సాయి బాబా గౌడ్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ కౌన్సిలర్ లు ఇట్టేడి నర్సారెడ్డి,బాదం రాజకుమార్ ,కొంతం మురళి,పిఏసీఎస్ చైర్మన్ భోజ రెడ్డి, నాయకులు, అజ్జు,నదీమ్,బాలరెడ్డి, హరీష్,మహేందర్, షెట్పల్లి నారాయణ గారు శ్రీనివాస్ పాల్గొన్నారు.వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పేదవారికి ఇంద్ర మా ఇల్లు రేషన్ కార్డులు ఇవ్వాలని ఉద్దేశంతోనే వార్డులలో గ్రామాల లో సభలు నిర్వహించి అర్హులైన వారికి ఇల్లు గానీ రేషన్ కార్డు గాని ఇవ్వాలని జరిగింది. ఇటువంటి కార్యక్రమం గత ప్రభుత్వంలో ఎప్పుడు కూడా చేపట్టలేదని ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం నిరంత ప్రక్రియ అని తెలపడం జరిగింది.




# పార్లమెంటులో ఎన్ఆర్ఐలకు రిజర్వేషన్

**న్యూఢిల్లీ :** పార్లమెంట్లో ఎన్ఆర్ఐలకు ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్ మరోసారి వ్యక్తమయింది. మంగళవారం జరిగిన విదేశీ వ్యవహారాల పార్లమెంటరీ కమిటీ సమావేశంలో కొందరు సభ్యులు ఈ డిమాండ్ లేవనెత్తారు. ఇటీవల కాలంలో ఎన్ఆర్ఐల సంఖ్య గణనీయంగా పెరిగిందని, ప్రవాసీయుల సమస్యలు పెరిగాయని సభ్యులు పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ నేతృత్వంలోని స్టాండింగ్ కమిటీ ప్రవాస భారతీయులకు సంబంధించిన పలు అంశాలపై చర్చించింది. కాంగ్రెస్ ఎంపి దీపేందర్ సింగ్ హుడా మాట్లాడుతూ, విదేశాల్లో ఉంటున్న తన పౌరులకు పార్లమెంటులో ఇటలీ రిజర్వేషన్లు కల్పించిందని, అలాగే భారత్లోనూ కల్పించాలని కోరారు. ప్రవాస భారతీయుల సమస్యలను మెరుగైన రీతిలో పరిష్కరించడానికి పార్లమెంట్లో ఎన్ఆర్ఐలకు ప్రాతినిధ్యం ఉండాలని చెప్పారు. పార్లమెంటరీ కమిటీ సమావేశం అనంతరం శశిథరూర్ మీడియాతో మాట్లాడుతూ, ఈ సమావేశంలో పాల్గొన్న సంస్థలు కొన్ని విలువైన ప్రతిపాదనలు చేశాయన్నారు. దేశీయ, విదేశీ అవసరాలను తీర్చగలిగే నైపుణ్యాన్ని భారత సంస్థలు కలిగి ఉన్నాయని చెప్పారు.



నైపుణ్యం కలిగిన కార్మికుల ఇమ్మిగ్రేషన్ను క్రమబద్ధీకరించడానికి, చట్టవిరుద్ధంగా విదేశీ వలసలను అడ్డుకోవడానికి, ఇతర అవాంఛనీయ కార్యకలాపాలను అరికట్టడానికి పార్లమెంట్లో ఎన్ఆర్ఐలకు ప్రాతినిధ్యం ఉండాలని ఓ ఎంపీ వాదించినట్లు తెలిసింది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులతో పాటు కేరళ నుంచి నార్కా రూట్స్, పంజాబ్ ప్రభుత్వానికి చెందిన ఎన్ఆర్ఐల వ్యవహారాల విభాగం, పీపుల్ ఆఫ్ ఇండియన్ ఆరిజన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండిస్టీ (పిఐఒసిసిఐ), సెంటర్ ఫర్ డిస్పోరా స్టడీస్, గుజరాత్ నుంచి సెంట్రల్ యూనివర్శిటీ ఆఫ్ గుజరాత్ ప్రతినిధులు పాల్గొన్నారు. వలసలు, ప్రవాస భారతీయుల సమస్యలపై దృష్టి సారించేందుకు ఉద్దేశించిన బిల్లు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ గతంలో జరిగిన సమావేశంలో ప్యానెల్కు తెలియచేసింది.

# రాష్ట్ర మంత్రులకు ఘన స్వాగతం పలికిన వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్ (మన వెలుగు) జనవరి 22 :** కరీంనగర్ పర్యటనకు విచ్చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కరీంనగర్ లోని హెలిప్యాడ్ వద్ద బుధవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఘన స్వాగతం పలికారు. మంత్రులను శాలువాలతో సత్కరించారు. అనంతరం తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో జరిగిన గ్రామసభకు మంత్రులతోపాటు రాజేందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 26వ తేదీ నుంచి నాలుగు పథకాలను ఏకకాలంలో అమలుకు శ్రీకారం చుట్టబోతున్నారని పేర్కొన్నారు. ఇంత పెద్ద ఎత్తున ఒకేసారి నాలుగు పథకాలను ప్రారంభించుకోవడం ఏ రాష్ట్రంలోనూ జరగలేదని తెలిపారు. నాడు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నదని చెప్పారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని పేర్కొన్నారు. దీంతోపాటు రైతులకు ఏటా 12 వేల రూపాయలను రైతు భరోసా కింద అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వెలిచాల రాజేందర్ రావ్ సూచించారు. అర్హులైన పేదలందరికీ పథకాలు అందుతాయని పేర్కొన్నారు.




# రేషన్ కార్డులను విడుదల చేసిన తరువాతనే సంక్షేమ పథకాలను అమలు చేయాలి

## - సిపిఐజిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఉస్మాన్

**మెట్ పల్లి టౌన్ (మన వెలుగు) జనవరి 22 :** సంక్షేమ పథకాల అమలు చేయడానికి కంటే ముందు రేషన్ కార్డులను మంజూరు చేసి ఆ తరువాత సంక్షేమ పథకాల అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఉస్మాన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మెట్ పల్లి మండలం కేంద్రంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని కోరుతూ ప్రభుత్వ పథకాలైన ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా మిగిలిన పథకాలకు అర్హులను ఎంపిక చేయాలంటే రేషన్ కార్డ్ దే ఆధారం అన్నారు. ఆ రేషన్ కార్డు ని ఇవ్వకుండా లబ్ధిదారుల ఎంపిక చేయటం కారణంగా ప్రజలలో గందరగోళం నెలకొందన్నారు నిజమైన లబ్ధిదారులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. కావున ప్రభుత్వ పెద్దలు ఈ విషయంపై స్పందించి ముందు రేషన్ కార్డులను మంజూరు చేసిన తర్వాత ఆ రేషన్ కార్డుల ఆధారంగా ప్రభుత్వ పథకాలలో లబ్ధిదారుల ఎంపిక చేయాలని ఆయన కోరారు.




# వసంత పంచమి వేడుకలు ఘనంగా జరుపుకుందాం

## - భక్తులకు ఇబ్బంది కాకుండా చూసే బాధ్యత అందరిది

## - జిల్లా పాలనధికారి అభిలాష అభినవ్

**బాసర (మన వెలుగు) జనవరి 22 :** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో ఫిబ్రవరి ఒకటో తారీకు నుండి మూడో తేది వరకు జరిగే వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.ఆమె ఆదేశాల మేరకు దేవస్థానం నందు ఫిబ్రవరి ఒకటో తారీకు నుండి 03వ తేదీ వరకు జరిగే వసంత పంచమి మహోత్సవాల సందర్భంగా జిల్లా ప్రభుత్వ యంత్రంగానికి సంబంధించి స్థానిక ఆర్డీవో సమక్షంలో దేవస్థాన కార్యాలయ ప్రాంగణంలో అన్ని శాఖలకు సంబంధించి అనగా రెవెన్యూ, పోలీస్, ఫిషరీస్ మరియు ఫైర్ మెడికల్ అండ్ హెల్త్,ఆర్టీసీ,ఆర్డబ్ల్యుఎస్ దేవదాయ శాఖ ఇత్యాది శాఖల ఉన్నతాధికారుల సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో సంబంధిత శాఖ అధికారులు ఎమ్మార్వో ఎంపీడీవో స్థానిక ఎస్ ఐ మరియు దేవాలయ కార్యనిర్వహణాధికారి గారు సహాయ కార్యనిర్వహణాధికారి గారు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.





**నదిలో సుడిగుండాలున్నాయి జాగ్రత్త.....**

దర్శనానికి వచ్చే భక్తులలో ఎక్కువ యువకులే ఉంటారని వారు పవిత్ర స్నానలు చేయడానికి గోదావరి నదిలో ఈతలు కొట్టడానికి ఎక్కువ అవకాశం ఉన్నందున సుడిగుండాలలో చిక్కుకునే ప్రమాదం ఉంటుందని గజ ఈతగాళ్లతో అధికారులు అప్రమతంగా ఉండాలని సూచించారు.

**ఆలయ మరియు నదీ పరిసరాలను శుభ్రంగా ఉంచాలి...**

ముఖ్యంగా దూర ప్రాంతల నుంచే కాకుండా వివిధ రాష్ట్రల నుండి భక్తులు అత్యధిక సంఖ్యలో వస్తారు కాబట్టి, నదీ జలాలలో స్నానమాచరించి ఆ జలాన్ని ఇంటివరకు తీసుకెళ్లడం ఆనవాయితీ. ఈ క్రమంలో నదీ పరివాహక ప్రాంతాలలో ప్లాస్టిక్ మరియు ఇతరాత్ర చెత్త లేకుండా చూసుకొని ఆలయ ప్రాంగాణంలో కూడా పరిశుభ్రత పాటించాలని, ప్లాస్టిక్ని దాదపు వాడకుండా చూడాల్సిన బాధ్యత అందరిదని తెలియజేసారు. దీనిపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలన్నారు.

**మహిళలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి....**

మహిళలు ఇబ్బంది పడకుండా మరుగుదొడ్లు అదే విధంగా స్నానమాచరించిన తర్వాత వారు బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక అర్రలు ఏర్పాటు చేయాలని కోరారు.ఇందులో ఆర్డబ్ల్యూఎస్ వారు ప్రధాన పాత్ర వహించాలని సూచించారు.మెడికల్ మరియు హెల్త్ క్యాంపుల ద్వారా భక్తులకు వచ్చే చిన్న చిన్న జబ్బులను నివారించేందుకు వారిపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.